


# పూనకం

వసుంధర

"అమ్మవారి సంబరాల్లో సుబ్బారావుకు పూనకం వచ్చింది. మనింట్లో అనాచారం జరిగిందంటోంది అమ్మవారు. బలి పుచ్చుకోనంది. కానుకలు తీసుకోనంది. ఇది మన కుటుంబానికే అరిష్టం ... ఏం చేయాలో నాకు పాలుపోవడంలేదు!" అమ్మ ఉత్తరంలో సారాంశమిది.

నాకు తెలుసు అమ్మ ఉత్తరం నా కలా ఎందుకు రాసిందో?

నేను అనూరాధను విడిచిపెట్టాలి. విడిచిపెట్టాలంటే విడాకులు తీసుకోవాలి. ఎందుకంటే అనూరాధ నా భార్య.

నేను అనూరాధను ప్రేమించి పెళ్లిచేసుకున్నాను.

అయితే అందులో అనాచారం లేదు. వాళ్లు మాకు దూరపు బంధువులే! అయితే, పేదవారు. కానీ కట్నం ఇవ్వలేరు. లాంఛనాలు జరపలేరు. అందుకని మా ఇంట్లో ఎవరికీ ఈ పెళ్లి ఇష్టం లేదు.

డబ్బు కోసమే అయితే నన్ను ప్రేమించిన మాలతిని పెళ్లి చేసుకుంటానని ఇంట్లో బెదిరించాను. మాలతిది మా కులం కాదు. మా కులంలో డబ్బుతో మాలతికి సాటిరాగల వాళ్లెవ్వరూ నన్ను పెళ్లి చేసుకునేందుకు సిద్ధంగా లేరు. మాలతి నన్ను ప్రేమించబట్టి గానీ, ఆమె తల్లిదండ్రులూ ఆమెను నా కివ్వడానికి సుముఖంగా లేరు. నేను అనూరాధను ప్రేమించి మాలతిని తిరస్కరించానన్న కృతజ్ఞతతో వాళ్లు నా కెలాంటి సాయం చేయడానికైనా సిద్ధంగా

**అతడు ముద్దముద్దగా "ఐ యామ్ సారీ! ఐ పిటీ యూ!" అన్నాడు. నేను వెంటనే "అయ్ టూ పిటీ యూ! నీ జ్యూస్‌లో చుక్క మందు కూడా కలవలేదు. అయినా నీకు విషా ఎక్కింది!" అన్నాను. అంతే! అక్కడ శ్మశాన నిశ్శబ్దం ...**

ఉన్నారు.

అనూరాధను డబ్బుకోసం కాదంటున్నామని నా తల్లిదండ్రులు ఒప్పుకుంటారా? ముఖ్యంగా నాన్న చాలా తెలివైనవాడు. ఎప్పుడూ ఏ విషయంలోనూ స్వతంత్రమివ్వని అమ్మకు - నా పెళ్లి విషయంలో స్వతంత్రమిచ్చేశాడు. మాలతి అంత కాకపోయినా, అమ్మ అన్నకూ డబ్బు బాగానే ఉంది. ఆయన తన కూతురు లీలను నాకు కట్టబెట్టాలని మహా తాపత్రయ పడిపోతున్నాడు. లీల.. మనిషి బాగానే ఉంటుంది కానీ, సంప్రదాయంలోని కుసంస్కారాన్ని పూర్తిగా వంటబట్టించుకున్నదని చిన్నప్పటినుంచీ నాకు తెలుసు. ఆమెకూ, నాకూ పొసగదు.

నేను అనూరాధనే తప్ప చేస్కోనంటే అమ్మ ఉరేసుకుంటానంది. చాలామంది ఈ కారణం చెప్పి ప్రియురాండ్రను వదులుకున్నారు. నేను మాత్రం - 'ఒక్క రోజు టైమిస్తున్నాను. నువ్వీ పెళ్లికి ఒప్పుకుంటున్నాననీ, నేను అనూరాధను పెళ్లి చేసుకున్నా ఉరేసుకోననీ చెప్పాలి. లేకుంటే నేను ఉరేసుకుంటాను. నా నూరేళ్ల జీవితం నీ చేతుల్లో ఉంది. నిర్ణయం నీది' అన్నాను.

కొడుకు వేరే పిల్లని, అంటే తమకిష్టంలేని పిల్లను చేసుకున్నాడని ఉరేసుకున్న తలిదండ్రులు న్నారని నేననుకోను. అంతగా అయితే కృంగిపో తారు. ఇంకా ఆడపిల్ల అలాంటి పనిచేస్తే అలా జరగొచ్చు కానీ.. ఆ రోజులూ పోయాయి.

నా మంత్రం అమ్మమీద పనిచేసింది. ఆమె హడిలిపోయింది.

అమ్మ హడిలిపోయినందుకు నేనెంతో సంబరపడ్డాను. ఆ భయం ఆమెకు నాపై ఉన్న ప్రేమకు తిరుగులేని సాక్ష్యం. తల్లి తనను ద్వేషించాలని ఏ బిడ్డా అను కోడు. మన సంప్రదాయం ఆత్మీయుత లనూ, అనుబంధాలనూ అధిగమింపజే స్తుంది. తల్లి ప్రేమకూడా అందుకు మినహాయింపు కాదు. అమ్మ నా పెళ్లిని ఆపాలని ఇతర విధాల ప్రయత్నాలు ప్రారంభించింది.

అనూరాధ తల్లి పంతొమ్మిది సంవత్సరాల వయసులో భర్తను కోల్పోయింది. అప్పుడామె రెండు నెలల గర్భవతి. తమకు వారసుడి నిస్తుం దేమోనని ఆమె అత్తమామలు బాగానే ఆదరిం చారు. ఆమె దురదృష్టం .. ఆడపిల్ల పుట్టింది. అత్తమామలు ఏవగించుకున్నారు. అసలా బిడ్డ తమ వంశాంకురం కాదన్నారు. ఆమె చెడిపోయిం దనీ ఎవరికో ఆ బిడ్డను కన్నదనీ ఆరోపించారు.

అనూరాధ తల్లి తెలివైనదే కానీ ఆ తెలివి నామె తన పవిత్రతను నిరూపించుకుందుకే విని యోగించాలనుకుంది. భర్త బ్యాంకు ఉద్యోగి. ఆ బ్యాంకులోనే ప్యూనుగా చేరింది. పరీక్షలు కట్టి ప్యాసై క్లర్కు పోస్టుకు ఎదిగింది. కొందరామెను పెళ్లి చేసుకుంటానన్నారు. వద్దంది. కొందరామెపై వలలు విసిరారు. తప్పించుకుంది. కార్గిల్ చొరబా టుదారుల్ని భారతసేనలు తరిమినట్లు ఆమె కోరికలను తరిమి కొట్టింది. ఒకోసారి మనసే ఎదురు తిరిగితే మనసునూ చంపుకుంది. ఆమెకు నిప్పు అన్నపేరు వచ్చింది. అయినా సీతను రాముడనుమానించిన ఈదేశంలో ఆ నిప్పుకూ అడపాతడపా చెదలు పడుతూనే ఉన్నాయి.

ఈ వాతావరణంలో అనూరాధ పెరిగి పెద్దదయింది. ఆమె చాలా తెలివైనది. క్లాసులో ఎప్పుడూ ఫస్టుగా ఉండేది. లోకజ్ఞానాన్నీ, ప్రపంచంపట్ల అవగాహననూ పెంచే ఎన్నో పుస్తకాలు చదివేది. తల్లి మాత్రం ఆమెకు పూర్తిగా తండ్రిపోలికలు వచ్చాయనీ, తన పవిత్రతకు ఆమె రూపమే ఋజువనీ సంబరపడేది.

అనూరాధకు జీవితంమీద ఎన్నో ఆశలున్నాయి. అవి నిజాలు కావాలని ఆమె కృషి చేస్తోంది. అయితే తల్లి జీవితం మాత్రం ఆమెకు అసందర్భంగా తోచేది. ఏ సంప్రదాయంకోసం ఆమె అపవిత్రతను నిరసిస్తోందో, పవిత్రతను గొప్పగా అనుకుంటుందో ఆ సంప్రదాయం హిపోక్రసీతో నిండి ఉన్నదని ఆమెకు అర్థమవుతోంది. తల్లి తన జీవితాన్ని వ్యర్థం చేసుకున్నదనీ, ఇంకా చేసుకుంటోందనీ ఆమెకు అనిపిస్తోంది.


నాకు అనూరాధ పరిచయమైనప్పుడు ఆమె బియ్యే సెకండియర్లో ఉంది. తొలి పరిచయంలోనే ఆమె నన్నాకర్షించింది. ఓల్గా కథల్లో చెప్పినట్లు ఇలాంటి ఆడపిల్ల సమకాలీన తెలుగు వాతావరణంలో అరుదు అనిపించింది.

చాలా తొందరగానే నేనామెను పెళ్లి చేసుకోవాలని నిర్ణయానికి వచ్చాను. నా నిర్ణయాన్ని భంగపరచడానికి అమ్మ అనూరాధ తల్లి శీలవతి కాదంది. అనూరాధ తండ్రి ఎవరో తెలుసుకోవడం కష్టమంది.

నేను చలించలేదు.

ఎందుకంటే మా ఇంట్లో అనూరాధ తల్లిపట్ల ఎంతో సానుభూతి ఉండేది చిన్నప్పుడు. ఆమె అత్తమామలను దుర్మార్గులుగా చిత్రించి మాట్లాడుకునేవారు. పవిత్రతకూ, సచ్ఛీలానికీ ఆదర్శంగా అలాంటి వారుండబట్టే ఈ కలియుగం ఇంకా కొనసాగుతోందనీ, లేకుంటే ప్రళయం ఎప్పుడో వచ్చి ఉండేదనీ అమ్మే చాలాసార్లు అంది.

ఇలాంటి మాటలు వినే విశాఖపట్నంలో ఉద్యోగంలో జాయినైనప్పుడు నేను వాళ్లింటికి వెళ్లాను. అప్పుడు నాలో ఉన్నది కుతూహలమొక్కటే! ఒకసారి ఆ కుటుంబాన్ని చూశాక నాకు అనూరాధ తల్లిపై గౌరవం పెరిగింది. అనూరాధంటే ప్రేమ పుట్టింది. అసలు



## మహిమకు మూడు ప్రశ్నలు

'మనసులో మాట'తో తెలుగులో మహిమ అన్న 'మాట' వినపడకుండాపోయిన నోటి దురుసు మహిమాచౌధురి గురించేనండీ మనం ఇప్పుడు చెప్పుకునేది!

అసహ్యించుకునేది: గాసిప్స్ రాతల్ని.

భయపడేది: కాలు జారి ఎక్కడైనా పడిపోతానేమోనని.

ప్రేమించేది: నాలో అందమైనవి.

బెడ్‌రూంలో: ష్.. గప్‌చుప్‌గా...

007

అనూరాధపై నాకు ప్రేమ పుట్టిందంటే పరోక్షంగా అమ్మే కారణం!

ఆ విషయమే అమ్మకు రాస్తూ,

"అనూరాధను నేను ప్రేమించి ఉండకపోతే ఆ కుటుంబం మీద నీ అభిప్రాయం ఇంకా మారి ఉండేది కాదు!" అని కూడా రాశాను.

నాకు తెలుసు ప్రజాస్వామ్యంలో రాజకీయాలు ప్రభుత్వాలకే కాదు, కుటుంబాల్లోనూ ఉంటాయి. అక్కడున్నట్లే ఇక్కడా మిత్ర, శత్రుపక్షాలుంటాయి. అనూరాధ తల్లి అత్తమామలు మా కుటుంబానికి శత్రుపక్షంవారు కాబట్టే మా ఇంటి వార్తల్లో ఆ శత్రుభావం ప్రతిఫలించేది. ఇప్పుడు అనూరాధ తల్లి శత్రుపక్షమైంది. బహుశా ఆమె అత్తమామలమీద అమ్మకు మిత్రభావం ఏర్పడే అవకాశముంది.

ఏమైతేనేం, నేను అనూరాధను పెళ్లి చేసుకోవాలనే నిర్ణయించుకున్నాను.

అనూరాధ తల్లి గాబరాపడింది.

"బంధుత్వాలకూ, ఆపేక్షలకూ దూరమై ఉన్న మాకోసం నువ్వూ వాటికి దూరం కావడం ఇష్టం లేదు, బాబూ!" అంది.

"బంధుత్వాలకూ, ఆపేక్షలకూ షరతులుండవు. దూరం మనుషులకు మాత్రమే! ఒకరికి దగ్గర కావాలంటే వేరొకరికి దూరం కాక తప్పదు కదా!" అన్నాను.

"అమ్మాయ్ ... నువ్వు చెప్పమ్మా!" అందామె.

అనూరాధ నన్ను బీచ్‌కి తీసుకువెళ్లింది.

"బంధుత్వాలకూ, ఆపేక్షలకూ దూరముండదన్నావు. అలాగే ప్రేమకూ దూరముండదు. నువ్వు నీ తల్లిదండ్రుల మాట విను. వాళ్లు చెప్పిన అమ్మాయిని పెళ్లి చేసుకో! నేను నిన్ను ప్రేమిస్తూనే ఉంటాను. మనమధ్య దూరముండదు!" అంది అనూరాధ.

"మన మధ్య దూరముంది. అందుకే పెళ్లి!" అన్నాను.

"బహుశా నువ్వు నా శరీరాన్ని ప్రేమిస్తున్నట్లున్నావు. పెళ్లి షరతు లేకుండా నీకు దగ్గరైతే, మీ అమ్మా నాన్నలు చెప్పిన వేరే పెళ్లి చేసుకుంటావా?" అంది అనూరాధ.

ఆశ్చర్యంగా ఆమెవంక చూశాను. ఆమె కళ్లల్లో ఏ భావమూ లేదు.

"పెళ్లి విషయంలో మన సంప్రదాయం గొప్పది. నేను అదే పాటిస్తాను!" అన్నాను.

"నిజం చెబుతున్నాను. నాకు శీలం, పవిత్రత వగైరాలమీద నమ్మకం లేదు. నీవు నీ తల్లిదండ్రులకు దూరం కాకూడదని నా అభిలాష. అందుకు దేనికైనా నేను సిద్ధమే!"

"అయితే నేను వేరెవరితోనైనా శారీరక సంబంధం పెట్టుకోమంటే ఒప్పుకుంటావా?" సూటిగా అడిగాను.

"నా శరీరం. నా ఇష్టం! ఆ విషయంలో నువ్వెవరూ చెప్పడానికి?"

"ఏమీ లేదు. నా విషయంలో నువ్వు చెప్పావు కదా అని!"



అనూరాధ ఇంక మాట్లాడలేదు.

ఆమె డిగ్రీ పరీక్షలు రాయగానే మా పెళ్లి జరిగింది. సింపుల్‌గా గుళ్లో జరిగిన ఆ పెళ్లికి అమ్మా, నాన్నా వచ్చి అక్షింతలు వేసి వెళ్లారు.

పెళ్లయి ఏడాదైనా ఇంకా నాకు అమ్మా నాన్నలతో సయోధ్య కుదరలేదు.

అప్పుడప్పుడూ అమ్మ ఉత్తరాలు రాస్తూంటుంది. ఆ ఉత్తరాలలో ఆక్రోశం, ఉక్రోషం ప్రకటితమవుతాయి.

కానీ ఈసారి ఉత్తరంలో మాత్రం అభియోగముంది. ఆ అభియోగం సామాన్యమైనది కాదు.

అనూరాధ ఇంటికి తరచుగా వస్తూంటాడు రామకృష్ణ. అతడు అనూరాధ తల్లికి బాంక్‌లో కొలీగ్. ఆమెకంటే అయిదేళ్లు చిన్నవాడు.

రామకృష్ణకు తల్లీ కూతుళ్లిద్దరితోటీ కూడా అక్రమ సంబంధముందట. ఆ కుటుంబం పూర్తిగా చెడిపోయిన కుటుంబం. ఆ కుటుంబంతో సంపర్కమేర్పడటం వల్ల మా కుటుంబం అనాచారం పాలయింది.

ఈ విషయం సుబ్బారావు పూనకంలో బయటపడింది.

అమ్మవారి సంబరాల్లో ఏటా సుబ్బారావుకు పూనకం వస్తూంటుంది. అందులో ఎన్నో ఆశ్చర్యకరమైన విశేషాలూ, నమ్మలేని నిజాలూ బయటపడుతూంటాయి. అయితే సుబ్బారావు ఏదీ సూటిగా చెప్పడు. విన్నదాన్ని బట్టి ఎవరికి వారు అన్వయించుకుంటారు.

గ్రామంలో జరిగిన కొన్ని అనాచారాలు చెప్పాడతడు.

తల్లీ కూతుళ్లకు ఒకే ప్రియుడున్న కుటుంబంతో సంపర్కం రావడం వాటిలో ఒకటి. అది అమ్మ మా కుటుంబానికి అన్వయించుకుంటే రామకృష్ణ పేరు మామయ్య సూచించాడు.

అమ్మ అనూరాధకు విడాకులంటుంది.

అడిగితే అనూరాధ ఏ క్షణాన్నైనా విడాకులకు సిద్ధమే.

ఆ విషయం అమ్మకు తెలుసు.

"ఈ పెళ్లి విషయంలో నా బాధ్యత ఏమీ లేదు. అంతా మీ అబ్బాయి బలవంతం. అతను ఎప్పుడడిగితే అప్పుడు నేను విడాకులకు సిద్ధం!"

## మళ్లీ ముగ్ధుడయ్యాడు...!

'హమ్ ఆప్‌కే హైఁ కౌన్' చిత్రంతో మాధురీదీక్షిత్ అభిమానిగా, ప్రేమికుడుగా మారిన చిత్రకారుడు ఎం.ఎఫ్.హుస్సేన్, ఇప్పుడు తాజాగా జూహీచావ్లా అభిమానిగా మారిపోయారు. రాజశ్రీ ప్రొడక్షన్స్ పతాకంపై సూరజ్ బర్జాత్యా రూపొందించిన 'హమ్ ఆప్‌కే హైఁ కౌన్' చిత్రాన్ని ఎం.ఎఫ్. హుస్సేన్ నలభైఏడుసార్లకు పైగా చూశారు. ఆ చిత్రంలో ఆమె నటనకు ముగ్ధుడై "నీ అభిమానిగా మారిపోయా"నంటూ తెల్లారేలోపు మాధురి రూపాన్ని కాగితంపై చిత్రీకరించి ఆమెకు బహూకరించారు. అంతే కాకుండా మాధురితో 'గజ్‌గామిని' అన్న చిత్రాన్ని కూడా ప్రారంభించేశారు. ఇది జరిగిన సంవత్సరానికి మాధురి అమెరికాలో శ్రీరామ్‌నేనేను రహస్యంగా పెళ్లి చేసుకోవడంతో అలిగిన హుస్సేన్, కొన్నాళ్లు ఆమెతో మాట్లాడటం కూడా మానేశారట. ఆ బాధనుంచి తప్పించుకునే ప్రయత్నంలో షారూఖ్‌ఖాన్, జూహీచావ్లా జంటగా నటించిన 'ఫిర్ భీ దిల్ హై హిందుస్తానీ' చిత్రాన్ని ఇటీవలే చూశారు. 'ఫలానా హీరోయిన్ అభిమాని హుస్సేన్' అనే ప్రచారాన్ని అమితంగా కోరుకునే ఎం.ఎఫ్.హుస్సేన్, అప్పుడు మాధురి నటనకు ముగ్ధుడైనట్టే ఇప్పుడు జూహీ నటనకు ముగ్ధుడై "నీ అభిమానిగా మారిపోయా"నంటూ తెల్లారేలోపు జూహీ చిత్రాన్ని గీచి ఆమెకు బహుకరించారు. మరి మాధురితో 'గజ్‌గామిని' టైపులో జూహీతో ఎటువంటి చిత్రాన్ని హుస్సేన్ నిర్మిస్తారో చూడాలి.

**007**

అని అనూరాధ అమ్మకు అక్షింతలు వేసే క్షణంలోనే స్పష్టం చేసింది.

సంస్కారాన్ని స్వార్థానికుపయోగించుకునే సంస్కారం సంప్రదాయం మనకిచ్చింది.

మేము విడిపోవాలనే అమ్మ కోరిక. నేను సహకరించడం లేదంతే!

ఇప్పుడు పూనకం నాలో రకరకాల ఆలోచనలు రేకెత్తిస్తోంది.

నాన్నకు జ్వరం వచ్చింది. సుబ్బారావు నాలుగు రోజుల్లో దిగిపోతుందన్నాడు. దిగిపోయింది.

ఇంకా సుబ్బారావు నాకు కాలేజీలో ఎన్నో రాంక్ వస్తుందో, ఉద్యోగం ఏ ఊళ్లో వస్తుందో చెప్పాడు. అవీ జరిగాయి.

సుబ్బారావు పూనకానికి ఎన్నో ఋజువులున్నాయి. అన్నింటికంటే విశేషం ఉత్తప్పుడు అతడు సామాన్యుడు. భాష కూడా సాధారణం.

అబద్ధమెందుకు సుబ్బారావు కారణంగా ఈ ఇరవయ్యో శతాబ్దపు అంతిమ ఘడియల్లో కూడా నాకు పూనకం మీద నమ్మకముంది.

కానీ ఈ విషయం అనూరాధకు చెప్పలేను.

సీతను శంకించిన రాముడు కూడా సూటిగా ఈ విషయం ఆమెతో చెప్పలేదు. లక్ష్మణుడి ద్వారా పని కానిచ్చాడు.

ఇలాంటి పనులకీలోకంలో లక్ష్మణులకేం కొదవ?

నేను రామకృష్ణ గురించి ఆచూకీ తీశాను.

అతడి కంత మంచి పేరు లేదు. పగలు రాముడట. రాత్రి కృష్ణుడట.

అయితే ఎవరూ అతణ్ణి అనూరాధ కుటుంబంతో కలిపి చెప్పలేదు. కానీ సాధారణంగా రాత్రిపూట మాత్రమే అతడు వాళ్లింటికి వెడతాడు.

నాలో కుతూహలం పెరిగింది.

ఆపీసు పనిమీద అనూరాధ తల్లి ఎప్పుడైనా పొరుగూరు వెడితే అనూరాధ ఒంటరిగా ఉన్నా అతడు వాళ్లింటికి రాత్రిపూట వెళ్లిన సందర్భాలున్నాయి.

ఎందుకు ... ఎందుకు వెడుతున్నాడు?


అడిగితే అనూరాధే చెబుతుంది కానీ ఆమె సంస్కారం గొప్పది. ఆమె నాకు చెప్పవలసినవన్నీ అడక్కుండానే చెబుతుంది. ఏదైనా దాచిపెడితే అడిగి తెలుసుకోవాలనుకోవడం సంస్కారం కాదు.

ఇంతకీ ఆమెకూ, రామకృష్ణకీ అక్రమ సంబంధముండి ఉన్నా నేనామె చెడిపోయిందని

## తిరిగి వెళ్లిపోదామనుకున్నాను!

"గత రెండేళ్లలో నాకు ఆరు ఫ్లాప్‌లు వచ్చాయి. మరో మూడు ఫ్లాప్‌లు వస్తే మా ఊరెళ్లిపోయి ఏదో ఒక పని చేసుకుందామనుకున్నాను" అన్నాడు హీరో శ్రీకాంత్ ఇటీవల జరిగిన ఒక సభలో. "నా సినిమాలు వరుసగా అపజయం పాలవుతున్న సమయంలో ఓ రోజు చిరంజీవి అన్నయ్య అన్నపూర్ణా స్టూడియోకు రమ్మని కబురు పెట్టారు. నేను అక్కడికి వెళ్లాను. "నటులకు ఫ్లాప్‌లు వచ్చినంత మాత్రాన క్రుంగిపో కూడ"దని ధైర్యం చెప్పారు. అంతేకాదు, "నీతో ఎవ్వరూ సినిమా తియ్యకపోతే నా సొంత బ్యానర్‌పై నిన్ను హీరోగా పెట్టి సినిమా తీస్తాను" అని చిరంజీవి అన్నయ్య చెప్పారు. మరో ఆరు సినిమాలు ఫెయిలైనా వాటిని తట్టుకునే ధైర్యాన్ని అన్నయ్యద్వారా పొందాను" అంటూ చిరంజీవి వైపు ఆప్యాయంగా చూడు శ్రీకాంత్. మెగాస్టార్ ఎక్కడైనా మెగాస్టారే!

007



అనుకోను. ఆమెవల్ల నా కెప్పుడూ ఏ లోటూ జరిగిందనిపించలేదు.

అయితే పెళ్లికి ముందు ఆమె తనకు శీలం, పవిత్రత అంటే నమ్మకం లేదంది. నాతో అక్రమ సంబంధానికి సిద్ధమేనంది. నా శరీరం, నా ఇష్టం అంది.

అప్పుడు నేనామె ప్రేమపూనకంలో ఉన్నాను. అన్నీ నాకు అనుకూలంగా కనిపించాయి. ఇప్పుడు సుబ్బారావు పూనకం ఆమె మాటలకు వేరే అర్థాన్ని తీస్తోంది.

రామకృష్ణ ...

అతడికీ, అనూరాధకూ ఏమిటి సంబంధం?

వాళ్ల సంబంధం గురించి నాకు బెంగలేదు. కానీ అనూరాధ అతడి విషయం నా దగ్గర ఎందుకు దాచిపెట్టాలీ అన్నదే నా బాధ!

ఒకసారి యాథాలాపంగా అనూరాధ వద్ద రామకృష్ణ ప్రసక్తి తెస్తే ఆమె కూడా యాథాలాపంగానే తనకు తెలుసునంది. మరోసారి అంత యాథాలాపంగానూ అతడు తరచు తమ ఇంటికి వచ్చివెడుతూండేవాడని చెప్పింది.

అప్పుడామె గొంతులో తడబాటు లేదు. కళ్లల్లో తప్పు చేసిన భావం లేదు. అయితే ఆమె శీలాన్నీ, పవిత్రతనూ నమ్మనంది కాబట్టి, తను చేసినది తప్పనే భావం ఆమెలో ఉండకపోవచ్చు.

కానీ ఒక్క విషయం మాత్రం నేను గమనించాను. అనూరాధ రామకృష్ణ గురించి చాలా ముక్తసరిగా మాట్లాడుతుంది. అతడి విషయంలో సంభాషణ పెంచాలంటే నాకేమో మొహమాటం.

అలాంటి సమయంలో అనుకోకుండా నాకు మూర్తితో పరిచయమైంది. అతడు రచయిత. కానీ అందరిలాంటివాడూ కాదు. తను వ్రాసే నవల్లో విలక్షణతా, సహజత్వం సమపాళ్లల్లో మేళవిస్తాడని అతడికి పేరు. ఈసారి అతడు విచిత్రమైన మనస్తత్వాన్ని పాఠకులకు పరిచయం చేయాలనుకున్నాడు. అతడి కథానాయకుడు వినోద్.

వినోద్ అందరితో మంచిగా ఉంటాడు. బుద్ధిమంతుడని పేరు తెచ్చుకుంటాడు. ముఖ్యంగా ఆడవాళ్లకు ఎక్కువగా సాయం చేస్తాడు. వారిని పొరపాటున కూడా తాకడు. వారి గురించి అసభ్యంగా మాట్లాడడు. కానీ వారిని తరచు ఒంటరిగా, ఇబ్బందికరమైన వేళల్లో కలుసుకుంటాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాళ్లు తనను నిరసించలేని విధంగా ప్రవర్తిస్తాడు. తను చొరవ చేయడు. చేయాలన్న ఉద్దేశ్యాన్నీ ప్రకటించడు. కానీ ఇతరుల్లో అనుమానం రేకెత్తించగలడు. వాళ్లు తనవద్ద అనుమానం వెలిబుచ్చితే నవ్వి ఊరుకుంటాడు.

వినోద్ వివరాలు వినగానే నాకు రామకృష్ణ గుర్తుకు వచ్చాడు. అందుకే ఆశ్చర్యంగా, "అలా చేయడంవల్ల వినోద్‌కేం లాభం?" అనడిగాను.

"అదో రకం శాడిజం. పరాయి ఆడవాళ్లతో తమకు అక్రమ సంబంధముందని ఇతరు లనుకోవడంలోనే అతడి కానందం. తన కారణంగా కాపురాలు చెడిపోతే పైకి దుఃఖం నటిస్తూ లోలోపల పొంగిపోతా రిలాంటివాళ్లు. వీళ్లు ఎక్కువగా విధవలపైనా, విడాకులు పుచ్చుకున్నవారిపైనా, ప్రేమ వివాహం చేసుకున్నవారిపైనా తమ దృష్టిని కేంద్రీకరించుకుంటారు. మీది ప్రేమ వివాహమని తెలిసే మీ దగ్గరకు వస్తే వినోద్‌వంటి వారి

గురించి మీ రెలా స్పందిస్తారో తెలుసుకోవాలి. మీ అభిప్రాయంలో నిజాయితీ ఉండాలి. ఎందుకంటే అది ఒక రచయిత ద్వారా ఎందరో పాఠకులను చేరుతుంది!" అన్నాడు మూర్తి.

"అందరూ నాకులాగే ఉండరు కదా!" అన్నాడు.

"మిమ్మల్నొక్కర్నే కాదు, మీవంటివారు చాలామందినే ఇంటర్వ్యూ చేయబోతున్నాను నేను!" అన్నాడు మూర్తి.

మూర్తికి సహకరించడం నా బాధ్యత అనిపించింది. అతడి కారణంగానే రామకృష్ణను నేను మరోకోణం నుంచి చూడగలిగాను.

"వినోద్‌కు ఏ స్త్రీ అయినా దగ్గరయ్యే అవకాశముందా?"

"ఉంది. ఆడవాళ్లకు మంచితనంపట్ల బలహీనత ఉంటుంది. మానసికంగా క్రుంగిపోతూనే ఆత్మార్పణకు సిద్ధమవుతారు!"

"ఈ విషయం తెలుసుకునే మార్గమెలా?"

"నిజం చెప్పించడానికి నా నవల్లో వినోద్‌చేత తాగిస్తుంటాను. తాగినప్పుడల్లా వినోద్ నిజాన్ని కక్కుతూంటాడు ...!" అన్నాడు మూర్తి.

అప్పుడే నా బుర్రలో ఓ పథకం రూపుదిద్దుకుంది.

నిజం గురించిన తపన నాకు లేదు.

రామకృష్ణ పేరు చెప్పి నాకూ, అనూరాధకూ మధ్య కొంత దూరం పెరిగింది. ఆ దూరాన్ని తొలగించాలి. అదీ అనూరాధ మనసుకు కష్టం కలగకుండా.

ఒకరోజున నేను అనూరాధతో "నువ్వు నన్ను పూర్తిగా నమ్ముతున్నావు కదూ!" అనడిగాను.

"నీ కిప్పుడా సందేహమెందుకొచ్చింది?" అంది అనూరాధ.

"నాకు కూడా నీ మీద ఏ అపనమ్మకాలూ లేవు. నీ గురించి ఏ అసంతృప్తీ లేదు. కానీ నేను చెప్పబోయేదీ, చెయ్యబోయేదీ మనమధ్య అపార్థాలు తేకూడదని నీ ముందరికాళ్లకు బంధం వేస్తున్నాను!" అన్నాను.

"మూడు ముళ్ల బంధమయింది. ముందరికాళ్ల బంధం తప్పుతుందా?!" అందామె నవ్వుతూ.

అప్పుడు నేనామెకు వినోద్ గురించి చెప్పాను.

"హేట్సాఫ్ టు మూర్తీ! వినోద్ చాలా గొప్ప పాత్ర!" అంది అనూరాధ.

"వినోద్‌లాంటి పాత్రను నిజజీవితంలో చూశావా?"

అనూరాధ నావంక ఆశ్చర్యంగా చూసింది.

"రామకృష్ణ గురించి నీ అభిప్రాయం?" అన్నాను.

"ఛీ! అతనా ... అతనలాంటివాడు కాడు!" అప్రయత్నంగా అందామె.

"ఆలోచించి చూడు ..."

అనూరాధ ఎక్కువసేపు ఆలోచించలేదు. "తెలియనప్పుడు నేరం అంటకట్టడం పాపం. అయితే రామకృష్ణ అలాంటివాడు కాదనడానికి అవకాశాలున్నాయి!" అందామె.

"ఇక నేను నీకు అసలు విషయం చెప్పక తప్పదు!" అంటూ నేనామెకు అమ్మ రాసిన ఉత్తరంలో వివరాలు చెప్పాను.

"అందుకా కొన్ని రోజులుగా అదోలా ఉన్నావు!" అంది అనూరాధ.

"అవును. ఆ ఉత్తరంలోని విశేషాలు నీకు చెప్పేదాకా మనమధ్య నాకు తెలియని దూరమేదో కనపడసాగింది. ఇప్పుడు నా మనసు తేలికయింది!"

"నువ్వా ఉత్తరంలోని విశేషాలు నమ్మావా?"

"నమ్మినా, నమ్మకపోయినా ఆ విశేషాలు నన్నంటలేదు!"

"నమ్మావా?"

"నువ్వు నమ్మమంటే నమ్ముతాను. అయితే నాకు వాటితో నిమిత్తం లేదు."

ఆమె నావంక అదోలా చూసి, "ఏమిటి నీ బాధ?" అంది.

"అమ్మ నీ మీద పగబట్టి ఉండవచ్చు. మామయ్య అవకాశం కోసం ఎదురు చూస్తూండవచ్చు. కానీ రామకృష్ణ వాళ్ల దృష్టిలో పడ్డాడంటే ఇందులో కొంత అతడి ప్రయత్నమూ ఉందని నా అనుమానం. అదే నిజమైతే అతడి అసలు రూపాన్ని బయటపెట్టడం నా కర్తవ్యం. ఎందుకంటే ప్రేమికులందరూ నాకులా, నీకులా ఉండరు!" అన్నాను.

"ఇప్పుడేం చేస్తావు?" అంది అనూరాధ.


"నీ సహకారముంటే అతణ్ణి బయటపెట్టడం పెద్ద కష్టం కాదు!" అన్నాను.

"ఏ రోజైతే నీ చిటికెన వేలు పట్టుకుని ఏడడుగులు అగ్నిహోత్రం చుట్టూ తిరిగానో అప్పట్నుంచీ ప్రతి మంచిపనికీ నా సహకారం నీకుండి తీరుతుంది!"

థాంక్స్ చెప్పబోయి ఆగిపోయాను. భార్యా భర్తల మధ్య థాంక్సుండకూడదని అనూరాధ అంటుంది.

ఆ తర్వాత నేను రామకృష్ణను కలుసుకున్నాను. నన్ను అతడాప్యాయంగా పలకరించాడు. ఆ మాటా ఈ మాటా అయ్యాక, "మా వాళ్ల గురించి రకరకాల పుకార్లున్నాయి. నేను పుకార్లు నమ్మేవాణ్ణి కాదు. అయినా మన సేదోలాగా అయిపోతోంది. మీకు వాళ్లతో సన్నిహిత పరిచయముంది. మీ నుండి నాలుగు మంచి మాటలు వాళ్ల గురించి వినాలనుంది!" అన్నాను.

"నాలుగు కాదు, నలభై మాటలు చెబుతాను. ఆ తల్లీ కూతుళ్లిద్దరూ దేవతలు. వాళ్ల గురించి



## చాలా పెద్ద మొత్తమది

"తమిళంలో 'వానత్తయ్‌పోల్' ఘనవిజయం సాధించి, పదిహేనుకోట్ల రూపాయలకు పైగా కలెక్షన్స్ సాధించింది. ఆ సినిమా తెలుగు వెర్షన్‌లో నేనే నటించాలన్న ఉద్దేశంతో డెబ్భై లక్షలకు ఆ చిత్రం రైట్స్ తెలుగులో కొన్నాను" అన్నారు డా॥రాజశేఖర్. "అంత పెద్ద మొత్తంలో ఎందుకు కొన్నారని చాలామంది నన్ను అడిగారు. అయితే నేను ఆ రైట్స్ కొన్న కొన్నాళ్లకే కోటిరూపాయలకు రైట్స్ కొనడానికి ఒక నిర్మాత ముందుకొచ్చారు. కానీ నేనే అమ్మలేదు. ఎందుకంటే ఆ సినిమాపై నాకు అంత నమ్మకం ఉంది" అంటున్నారు శ్రీ సాయి గణేష్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రం గురించి రాజశేఖర్. తయారై విడుదలవ్వాలి కదా!

007

తప్పు మాటంటే కళ్లు పోతాయి!" అన్నాడు రామకృష్ణ.


రామకృష్ణ నటిస్తున్నాడో, నిజం చెబుతున్నాడో తెలియులేదు కానీ నటన అయితే మాత్రం అతడు మహా నటుడే ననిపించింది.

ఆ తర్వాత వారం రోజుల్లో రెండుసార్లు అతడు నేను లేనప్పుడు మా ఇంటికి వచ్చి వెళ్లాడు. అప్పుడు నాకు కాస్త అనుమానం కలిగింది.

మరో పది రోజుల్లో మా ఇంట్లో ఓ పార్టీ ఏర్పాటు చేశాను. దానికి అనూరాధ తల్లి కొలీగ్స్, అనూరాధ క్లాస్‌మేట్స్, నా కొలీగ్స్‌తోపాటు మూర్తి కూడా వచ్చాడు.

అక్కడివారందరికీ నేను మూర్తిని పరిచయం చేశాను రచయితగా.

పార్టీ బాగా జరిగింది. చివర్లో కొందరు కాక్‌టెయిల్ అన్నారు. ఆడవాళ్లు అభ్యంతర పెట్టారు.



మూర్తి మాత్రం కాక్‌టెయిల్‌ని సమర్థిస్తూ, "ఇష్టమున్నవారు మాత్రమే ఇందులో పాల్గొనవచ్చు. కాక్‌టెయిల్ పార్టీ అంటే నాకెంతో ఇష్టం. కానీ నేను మందు పుచ్చుకోను. మందు పుచ్చుకున్నవారు చెప్పే అసలు సిసలు నిజాల్లోంచి నేను అసలు సిసలు కథలను తెలుసుకుని పాఠకులకు అందిస్తాను. భయపెట్టే నిజాలను తమలో దాచుకున్నవారే మందుకు భయపడతారు. అలా భయం లేనివారు నా కథా వస్తువులకు సహకరించండి. ఎవరివీ పేర్లు బయటపెట్టనని హామీ ఇస్తున్నాను!" అన్నాడు.

వచ్చినవారిలో మొత్తం ఆరుగురు మగవాళ్లు మాత్రం మందు పుచ్చుకునేందుకు ఒప్పుకున్నారు. రామకృష్ణ ఒప్పుకోలేదు.

"జీవితంలో ఒక్కసారి కూడా తాగలేదు!" అన్నాడతడు.

అది నిజమని చాలామంది సమర్థించారు.

నేను రామకృష్ణను పక్కకు పిలిచాను. అతడు కనుక నా భార్య పవిత్రతను నమ్మితే ఈ పూటకు మందు పుచ్చుకుని ఆమె సచ్ఛీలతను తన మాటల్లో నిరూపించాలని చెప్పాను.

రామకృష్ణ తల అడ్డంగా ఊపాడు.

ఒప్పుకున్న వాళ్లకు మందు, ఒప్పుకోనివాళ్లకు ఆపిల్ జ్యూస్ సర్వ్ చేయడం జరిగింది.

కాసేపట్లో అక్కడి వాతావరణం మారిపోయింది.

మందు పుచ్చుకున్న వారందరూ ప్రశాంతంగా ఉన్నారు. జ్యూస్ పుచ్చుకున్న వారు ఒక్కొక్కరే వాగుడు ప్రారంభించారు. అందులో కొంత ఆవేశముంది. కొన్ని రహస్యాలున్నాయి.

ఒకడు పరీక్షలో కాపీ కొట్టాడు. ఒకడు ఆఫీసులో లంచం పట్టాడు. ఒకడికి పక్కింటావిడపై ఆశ ఉంది. ఒకడు దేవుడికి మొక్కు ఎగ్గొట్టాడు.

ఒక్కొక్కరూ ఒకో వింత చెబుతుంటే, నేను, "మూర్తీ సాబ్! మన ట్రిక్ ఫలించింది. జ్యూసడిగిన వారికి మందులో జ్యూస్. మందడిగిన వారికి జ్యూస్‌లో మందు! పార్టీ ఇప్పుడు మహా మజాగా ఉంది!" అన్నాను.

మూర్తి నోట్‌బుక్ తీసుకుని మహా బిజీగా ఉన్నాడు.

ఉన్నట్లుండి రామకృష్ణ లేచాడు. అడుగు ముందుకు వెయ్యబోయి తూలాడు. ఏదో మాట్లాడబోయి తడబడ్డాడు. ఎవరో తనని పట్టుకోబోతే, "ఆగండి!" అన్నాడు.

ఆ తర్వాత అతడి నోరు ఆగలేదు.

ముందతడు నా మీద జాలిపడ్డాడు. అయితే అనురాధ మగాణ్ణి సుఖపెట్టే ఆడదన్నాడు. పెళ్లయ్యాక కాస్త పతివ్రతయిందన్నాడు. అయినా తనకు బాధ లేదన్నాడు. అనూరాధ తల్లి వయసుకు మాత్రమే కాదు, రసికతలోనూ పెద్దదన్నాడు.

అక్కడ ఆడవాళ్లు లేరు. వాళ్లు పక్క గదిలోకి మారారు. అయితే రామకృష్ణ మాటలకు సగంమందికి నిషా దిగిపోయింది. అతడి మాటలు వినడానికి మొత్తం జనమంతా నిశ్శబ్దం అయిపోయారు. ఆ నిశ్శబ్దం పక్క గదిలోని ఆడవాళ్లను ఆకర్షించింది. వాళ్లూ వచ్చారు.

రామకృష్ణ ఆగడంలేదు. చెప్పిందే మళ్లీ మళ్లీ చెబుతున్నాడు.

అతడి మాటలకు అనూరాధ, ఆమె తల్లి ఇద్దరూ ప్రాన పడిపోయారు.

"మొదటిసారి మందు పడేసరికి గురుడికి కిక్ ఎక్కడ తగలాలో అక్కడే తగలింది!" అన్నాడో మందుకొట్టి షాక్ తిన్నవాడు.

కొందరు నావంక జాలిగా చూశారు. కొందరు చూపులతో ఆగక "గురూగారూ! తాగుబోతు మాటల్ని మీరు నమ్మొద్దు. మేమూ నమ్మం!" అన్నారు ఎంతో నిజాయితీగా.

నేను రామకృష్ణను సమీపించి అతడి భుజంమీద చెయ్యి వేసి, "మిస్టర్ రామకృష్ణా, కూల్‌డౌన్!" అన్నాను.

అతడు ముద్దముద్దగా "ఐ యామ్ సారీ! ఐ పిటీ యూ!" అన్నాడు.

నేను వెంటనే "అయ్ టూ పిటీ యూ! నీ జ్యూస్‌లో చుక్క మందు కూడా కలవలేదు. అయినా నీకు నిషా ఎక్కింది!" అన్నాను.

అంతే! అక్కడ శ్మశాన నిశ్శబ్దం ...

ఈ విశేషం అమ్మకు ఉత్తరం రాస్తూ, "అమ్మా! నువ్వు పూనకాలను కాదు, మనుషులను నమ్మాలి!" అని రాశాను.

ఆ తర్వాత అమ్మ మళ్లీ నా కెన్నడూ పూనకాల గురించి రాయలేదు. నేనూ నా విషయంలో నిజమైన పూనకాల జోస్యాలను బుర్రలోంచి చెరిపేశాను. ■

## నారింజతొన నోట్లో పడితే...

కోడి రామకృష్ణ పరిశ్రమకొచ్చిన తొలిరోజుల్లో మొదటి ప్రయత్నంగా చిరంజీవి హీరోగా ఓ చిత్రాన్ని ప్రారంభించారు. చిత్రం పేరు 'ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య'. ఓరోజున పడవలో షూటింగ్ జరుపుతున్నారు. అందులో చిరంజీవి, కోడి రామకృష్ణ, మరికొంతమంది సాంకేతికనిపుణులు ఉన్నారు. ఎవరో నారింజకాయ తీసుకురావడంతో పడవలోనే ఉన్న చిరంజీవి నారింజ తొనలు తింటూ, దర్శకుడి వైపు చూశారు. కొద్ది దూరంలోఉన్న కోడి తన అసిస్టెంట్లతో స్క్రిప్టను చర్చిస్తున్నాడు. కాసేపటికి చిరంజీవి రామకృష్ణతో "ఈ నారింజ తొన నీ నోట్లో పడితే ఈ సినిమా సక్సెస్ అవుతుంది, దర్శకుడుగా నువ్వు కూడా సక్సెస్ అవుతావు" అన్నారు. దాంతో కోడి రామకృష్ణలో టెన్షన్ మొదలైంది. "రెడీగా ఉండు! నంబర్ వన్...,టూ...,త్రీ.." అని జాగ్రత్తగా నారింజతొనను కోడి రామకృష్ణ వైపు విసిరేశారు చిరంజీవి. నారింజతొన నోట్లో పడుతుందో లేదో అన్న టెన్షన్‌తో వున్న కోడి రామకృష్ణ తన నోటిని బాగా తెరిచి దాని వైపు కదిలారు. నారింజతొన నోట్లో పడింది. సినిమా సక్సెస్ అయింది. దర్శకుడుగా కోడి రామకృష్ణ కూడా పరిశ్రమలో నిలదొక్కుకున్నారు.

007